# మూడు ముళ్ళు

కాశీనాథ కాశీనాథ



పద్మ కళ్లనీళ్లు పెట్టుకుంటోంది తన ప్రియుడు రామకృష్ణకి తనని చేసుకోవటానికి వీలులేదు. తనకి మూడోనెల గర్భం. ఈ సమస్య ఎలా తీరుతుంది?

* * *

వరంధామయ్యగారు తన మరణానికి ఇంక కొన్నివారాల క్షేము మాత్రమే వుందని తెలుసుకున్నారు. ఈ లోగా తన ముగాలంగా విడిపోయిన శేషాద్రి, వాడి స్నేహితుడి మధ్య స్నేహం పునరుద్ధరించ బడాలి. అది తను చూడాలి ఎలా?

* * *

రాణి దిగులుగా కూర్చుంది. తనకి పెళ్ళి యిష్టంలేదు. తనకి బాసే కావాలి. కానీ, తన తండ్రి, వరుడుకూడ ఈ పెళ్లి గురించి చాల పట్టుదలగా వున్నారు. తప్పించుకునే మార్గంలేదు. ఏంచెయ్యాలి?

* * *

పద్మ, వరంధామయ్య, రాణీ—ఈ ముగ్గురూ ఒకరికొకరు ఏదోవిధంగా సంబంధించిన వారే. కాని వారి సమస్యలు అలా సంబంధించినవి కావు. విభిన్నమయిన సమస్యలు.

సమస్యలనేవి మనుష్యులని బాధిస్తాయి. ఇందులో ఆశ్చర్యపడవలసిన దేదీలేదు. తమ సమస్యలని యితరుల సమస్యలుగా చేసి బాధించేవారు కొందరైతే యితరుల సమస్యల్ని తమ సమస్యలుగా భావించి మథనపడేవారు కొందరు. ఆ రెండోకోవకి చెందినవారే రాజారావుగారు.

రాజారావుగారికి ఆ ముగ్గురూ తెలుసు. పద్మ ఆయన కూతురు. వరంధామయ్య గారు ఆయన చిన్నప్పటి మేస్టారు. రాణి చిన్నతనం అంతా వాళ్ళింట్లోనే గడిపి అలరించిన పిల్ల.

ఈ ముగ్గురంటే రాజారావు గారికి ప్రాణం. వాళ్ళు ఆయనకి ఆత్మీయులు. ఆయనకి జీవితంలో అందరికంటే యిష్టమయిన వ్యక్తులు. ఆ యిష్టం ఎప్పుడు ఏ సందర్భంలో ఏర్పడిందో తెలియదు. ఆయనకి యింట్లో, ఎవరిమీదా, చివరికి భార్యమీద కూడ లేనిప్రేమ కూతురు పద్మ అంటే వుంది. వరంధామయ్య గారు కేవలం మాస్టారుకాదు. రాణి ఆయన ప్రాణం.

* * *

# మూడవ మనిషి

'నాకు మూడోనెల' అంది పద్మ తల వంచుకుని. రామకృష్ణ అదిరిపడ్డాడు. 'నిజం ?' అన్నాడు.

'నిజమే. సుమారు పదిహేను రోజుల నుంచీ అనుమానంగానే వుంది. నిర్ధారణ అయాక చెబుదామనుకున్నాను' అంది.

ఎవరికైనా అది సంతోషించవలసిన విషయమేకాని వాళ్ళకి కాదు.

పద్మ. రామకృష్ణ కాలేజీలో చదువు కుంటున్నారు. ఏ ముహూర్తాన మొదటి సారి కలుసుకున్నారోగాని ఒకరంటే వొకరికి ప్రాణం అయింది. రామకృష్ణకి కాల గమనం తెలియలేదు. ఇల్లు, సమస్యలు గుర్తుకి రాలేదు. పద్మ తప్ప కంటికి ఎవరూ కనిపించలేదు. పద్మకూడ రామ కృష్ణ అంటే ప్రాణంగా చూసుకుంది. దేనికీ అభ్యంతరం చెప్పలేదు. ఫలితం— మూడోనెల.

రామకృష్ణకి యిన్నాళ్ల తర్వాత ఈ క్షణాన యిల్లు, అమ్మ, నాన్న, చెల్లెలు గుర్తుకి వస్తున్నారు.

రామకృష్ణ తండ్రిపేరు నీలకంఠం. చెల్లెలుపేరు బాల, అవిటిపిల్ల. కాలు కొంచెం ఎత్తెత్తి వేస్తుంది. అది తప్పితే చక్కని చుక్క. అయితే అది పెళ్ళికి పెద్ద ప్రతిబంధకం అయిపోయింది. చూస్తూ - అవిటిపిల్లను - ఎవరు పెళ్లి చేసుకుంటారు ?.


బాల పుట్టడం అందరిలాగే లక్షణం గానే పుట్టింది. ఎనిమిదేళ్లు వచ్చేదాక ఆట పాటల్లో ప్రావీణ్యం సంపాదించింది. కానీ ఒకసారి పొరబాటున పొరుగు అబ్బా యితో ఆడుకుంటూ అతనికి అందకుండా పరిగెత్తబోయి అరుగుమీద నుంచి జారిపడి కాలు విరగగొట్టుకుంది.

ఆమె పెరిగి పెద్దదవుతున్నకొద్దీ ఆమెతోపాటు ఆమె పెళ్లి సమస్యకూడ పెద్దదవుతూ వచ్చింది. సామాన్యమయిన కట్న కానుకలు కూడ యివ్వలేని నీలకంఠా నికి అవిటిపిల్ల పెళ్లిచేయడం భయంకర మయిన సమస్య అయింది.

ఇంతటి చీకటిలో నీలకంఠానికి తోచిన వెలుగు రేఖ రామకృష్ణ. చదువులోనూ, తెలివితేటలలోనూ అందరికంటే ముందువున్న రామకృష్ణ పెళ్లి, ఆ పెళ్లికి వచ్చే కట్నంతో బాలకి పెళ్లిచేయాలి. ఇదీ నీల కంఠంగారి ఆలోచన.

ఇంటి పరిస్థితులను ఆకళింపు చేసు కున్న రామకృష్ణకి పద్మకి గర్భం అని తెలియగానే తను పద్మని పెళ్లిచేసుకుని తీరవలసిన అగత్యంతోచి అదిరిపడ్డాడు. పద్మ అంటే యిష్టంలేక కాదు. తన చెల్లెలు బాలపెళ్లి జరిగేవిధంగా తన పెళ్లి


4 బహుమతులు గెలవండి





ముగింపు తేది 24—1—73 | లిట్‌క్విజ్ ఎం | లిట్‌క్విజ్ ప్రైవేటు లిమిటెడ్,
పొల్యూషన్ తేది 28—1—73 | ఉచిత కాపీకై వ్రాయండి. | బొంబాయి—7. (400—007)



ఆల్బో-సాంగ్

అన్ని వయసుల
వారికీ ఆదర్శక బలవర్ధకం




జె. అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).

## తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ మా "కేశ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Prem Trading Co. (V.N.)
P.O. Katri Sarai (Gaya)

## సంపూర్ణ ఆరోగ్యం పొందండి



శాస్త్రీయ పద్ధతిలో శస్త్ర చికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్నిపొందుటకు సెక్సు స్పెషలిస్టు (గుప్తరోగనిపుణులు)ను సంప్రదించండి. 22 సంవత్సరాల అనుభవం.

డా. రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు) చేయును, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనత మందుల ద్వారానేకాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు : ఉ. 8—00 నుండి 1—00 వరకు సా. 4—00 నుంచి రా: 9—30

ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితం.

**రాయ్ మెడికల్ హాల్**

గాంధీనగరం, అలంకార్ టాకీస్ ఎదుట
విజయవాడ — 3. (ఫోన్ : 74658)

**మూలశంకకు**
త్వరగా
నమ్మకమైన
**హెడెన్సా**
విరేచనమంతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

Bensons 2141 TEL




జరగాలి.

ఇదంతా పద్మని చూస్తోంటే గుర్తుకి రాలేదు. పద్మ కళ్లముందు వుంటే ఏ బాధలూ గుర్తుకిరావు. అన్నీ మరచిపోయేటట్లు చేస్తుంది పద్మ. పద్మ తనకి కావాలి. ప్రత్యేకించి ఈ పరిస్థితుల్లో తను పద్మని తప్పకుండా చేసుకోవాలి.

పద్మ తండ్రి రాజారావుగారు రిటైరయిన గుమాస్తా. వాళ్ళకి వున్న కాస్త పొలంమీద వచ్చేది పింఛనుతో కలిపి వాళ్ళకి సరిగ్గా సరిపోతుంది. ఎలాగో కష్టపడి పద్మని చదివిస్తున్నారు. అయితే అవేమీ పద్మ ముఖంలో కనిపించదు. ఎప్పుడూ సరదాగా వుండే ముఖం ఆమెది.

అలాంటి పద్మ యివాళ ముభావంగా వుంది. ఆమె ముందు కూర్చుని రామకృష్ణ సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు.

రెండు నిమిషాలాగి 'నేనివాళ వూరికి వెడతాను' అన్నాడు.

'దేనికి ?'

'మా నాన్నగారితో మాట్లాడతాను !

పద్మ తలవూపింది.

అన్నాడేగాని, తండ్రితో మాట్లాడేది ఏదీలేదని రామకృష్ణకి తెలుసు! అయితే ఈ సమస్యని ముందుకు తీసుకురావటానికి మార్గం ఒకటే కనిపించింది. కలం తీసుకుని పద్మ తండ్రికి వుత్తరంద్వారా తెలియపర్చడం.

అనుకున్నట్లే లక్ష్మీపురం వెళ్లి వుత్తరం రాశాడు.

* * *

ఉత్తరం అందుకున్న రాజారావుగారిలో ఆందోళన చెలరేగింది. 'నిజమేనా ?' అన్నారు కూతుర్ని పిలిచి. తలవంచుకుని తల వూపింది పద్మ.

కాస్త నిలవరించుకున్నాక 'ఈ వుత్తరం చదువు' అంటూ యిచ్చారు పద్మ చదివి ఏం మాట్లాడకుండా యిచ్చేసింది. రామకృష్ణ తనని విస్మరించడని తనకి ఏ పరిస్థితులలోనూ అన్యాయం చేయడని ఆమె నమ్మకం. ఆ నమ్మకంతో చూస్తే ఈ వుత్తరంలో దిగులుపడాల్సిన విషయమేదీ కనిపించలేదు.

అయితే రాజారావుగారు అంత తేలికగా తీసుకోలేక పోయారు. విషయాన్ని వివరిస్తూ రామకృష్ణ తండ్రి నీలకంఠంగారికి వుత్తరం రాశారు.

ఆయన రాసిన వుత్తరానికి నీలకంఠం దగ్గరనుంచి త్వరగానే సమాధానం వచ్చింది. అయితే అది ఆయన ఆశించిన తీరులో లేదు. ఆయన తన పరిస్థితిని విపులంగా రాశాడు.

తాను తన అవిటి కూతురైన బాల వివాహం చెయ్యగల పరిస్థితిలో లేనని, ఆడపిల్ల పెళ్లికి కనీసం పదివేలు ఈయగల్గితే అది కష్టంకాదని వుంది. ఇంత సొమ్ము కట్నంగా యివ్వగలస్థితిలో తానిప్పుడు లేకపోయినా, ఆ మార్గం తన కొడుకుద్వారా చేసుకోగలనని వుంది. అంటే, తగుచదువు, అందం, వుద్యోగావకాశం వున్నకొడుకుకి తగుమాత్రం కట్నం రాబట్టి. ఆ కట్నంద్వారా బాల వివాహం జరిపించదలచుకున్నానని ఆయన రాశాడు.

ఉత్తరం చదవగా చదవగా రాజారావుగారికి తోచినదేమిటి అంటే పదివేలకట్నం తానీయగల్గితే పద్మ, రామకృష్ణులు వివాహం జరగటానికి అభ్యంతరం వుండదు. కానీ, తన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా యిది అసంభవం. మరోమార్గం ఏమిటి అంటే బాలని వివాహం చేసుకోవటానికి ఎటువంటి కట్నం ఆశించని వ్యక్తి అంగీకరించాలి యిది మరీకష్టం.

ఆలోచించినకొద్దీ పద్మ వివాహ విషయం భయంకరమయిన సమస్యగా తోచింది రాజారావుగారికి.

* * *

కూతురి పెళ్లి సమస్యతోనే బాధపడుతున్న రాజారావు గారికి గోరుచుట్టుపై రోకటి పోటులా మరో కష్టం వచ్చింది. అయితే యిది స్వంత విషయం కాకపోయినా దాదాపు అలాంటిదే. తన చిన్ననాటి మాస్టారు పరంధామయ్యగారి సమస్య.

కాసేపు అలా పార్కులో తిరిగి వద్దామని బయలుదేరిన రాజారావుగారికి పరంధామయ్యగారు కనిపించారు.

ఆశ్చర్యం, సంతోషం రెండు కలిగాయి రాజారావుగారికి.

'ఏమిటి మాస్టారూ, యిలా వచ్చారూ!' అన్నారు ఆశ్చర్యంగా.

రాజారావుగారిని చూసినందుకు ఆనందం ఆయనకూ కలిగిందిగాని. ఆయన ముఖంలో కొంత బాధకూడ చోటుచేసుకుని వుంది

'నా ఆరోగ్యం సరిగ్గా వుండటంలేదు

రాజారావూ, ఈమధ్య కడుపులో బాధ ఎక్కువయింది. ఆపరేషన్‌చేస్తే బ్రతికే కాసిని రోజులూ సుఖంగా బ్రతకవచ్చన్నాడు డాక్టరు' అన్నారాయన నిర్వికారంగా.

'అవేం మాటలు సార్. మీరింకా చాలా కాలం బ్రతుకుతారు.'

'నాకు లేని భ్రమలు కలిపించి బాధ ఎక్కువ చెయ్యవద్దు. నాకు తెలుసు నేనెక్కువకాలం బ్రతకనని కాని నా అసలు బాధ అదికాదు. బ్రతికే ఈ కొన్నికాలం మనశ్శాంతితో బ్రతకాలని..' అని నిట్టూర్చారాయన.

రాజారావుగారు ఏమీ మాట్లాడలేదు. ఆయన మాట్లాడతారని రాజారావుగారు ఆగారు.

పరంధామయ్యగారు మౌనంగా వుండటం చూసి 'చెప్పండి నేనుకూడ మీకు కావలసిన వాడినేగా' అన్నారు.

'చెప్పాలనే నాకూ వుంది ఎందుకంటే వినేవాళ్ళెవ్వరూ నాకు కనిపించలేదు ముఖ్యంగా మా అబ్బాయి. మా అబ్బాయి శేషాద్రి నీకు తెలుసుగా చిన్నప్పుడు చూసి వుంటావు వాడికి ఒక స్నేహితుడు వుండేవాడు ఇద్దరూ చాల చనువుగా స్నేహంగా వుండేవారు. అతను తరచూ మాయింటికి వచ్చేవాడు అతనంటే నాకు అభిమానం ఏర్పడింది వాళ్ళిద్దరి స్నేహం వాళ్ళు చూడ ముచ్చటగా వుండేది ఇద్దరూ నాదగ్గర పాఠాలు నేర్చుకున్నారూ. అయితే నాకు అతనిదగ్గర చనువు ఏర్పడలేదు కాని, వాళ్ళిద్దరూ అలా విడదియ్యలేని స్నేహితులుగా కలిసి నాకళ్ళ ఎదుట తిరుగుతూ వుండాలని నాకెప్పుడు ప్రబలమైన కోరిక వుండేది.

'ఇంటి పక్క బిల్లు కాబట్టి మాయింట్లో అన్ని పనుల్లో సాయపడేవాడు మావాడు కూడా వాళ్లింటికి వెళ్లేవాడు'

'ఇద్దరి గుణాల్లో భేదావుంది. మావాడు దూకుడు మనిషి. మాట తూలతాడు అతను నిదానస్థుడు అభిమానం కలిగిన వాడు. మాటపడు అలాంటి విషయంలో మావాడి మాటంటే సహించేవాడు కాదు

'ఇద్దరూకలిసి పెరిగి ప్రయోజకులయ్యారు. ఒక యింటిని కొనాలని సొమ్మేతు యిద్దరూ సంపాదించారు. ఒక యిల్లు అమ్మకానికొస్తే యిద్దరూ కలిసి దానిని కొన్నారు ఉత్తరం వాటా మేము తీసికొన్నాము. దక్షిణం వాటా వాళ్ళు తీసికొన్నారు. ఇద్దరికీ పెళ్లిళ్ళు అయ్యాయి. పిల్లలు కలిసి ఆడుకునేవారు. అయితే ఒక సంఘటనద్వారా వాళ్లు విడిపోయారు.


(ముగింపు పైవారం)



# అనోలియమ్
## కోల్డ్ రబ్

జలుబులను దగ్గులను నివారించే మరొక అమోఘమైన శక్తి

అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీంపు

6 శక్తివంతమయిన ఔషధాలుకల అనోలియమ్ బాగా లోతుకి చొచ్చుకుపోయి గుణం ఇస్తుంది జలుబులు, దగ్గులు చప్పున చల్లగా తగ్గాలంటే అనోలియమ్! అనోలియమ్ తల్లిప్రేమవలె చల్లనిది, అంత శక్తికలది. అనోలియమ్ ఎలా వాడవచ్చునో చూడండి.




ఇప్పుడు సీసాలలో కూడా దొరుకుతోంది!

# అనోలియమ్

వెలకూడా సరసమయినదే!

# మూడు ముళ్ళు

కాశీనాథుని కాశీనాథ



(గత సంచిక తరువాయి)

ఒకసారి ..

'పంచాయితీ ఎలక్షన్లు వచ్చాయి. వివరో ఇద్దరు అభ్యర్థులు నిలబడ్డారు వీళ్ళు పొరబాటున వేరొక అభ్యర్థికి మాట యిచ్చారు. తర్వాత ఆ నిర్ణయానికే కట్టు బడ్డారు పోటీలో చిత్తశుద్ధితో పనిచేసి ఆతర్వాత ఎప్పటిలాగే స్నేహంగా వుండాలని వాళ్ళవుద్దేశ్యం. అది వాళ్ళకి సాధ్యంకాలేదు. పోటీ ఎంత తీవ్రంగా జరిగిందంటే యిద్దరు ఒకళ్ళ నొకళ్ళు నిందించుకున్నారు. ఒకళ్ళ కొకళ్ళు శత్రువుల్లా కనబడ్డారు.

'మావాడు బాగా తొందరపాటు మనిషని చెప్పానుగా. ఎలక్షను వేడిలో యింకా తొందరపడ్డాడు. 'అతని మాట లెక్క ఏమిటోయ్. వాళ్ళ అమ్మకి పెళ్ళికాకుండా పుట్టిన మనిషి'...అన్నాడట. ఆ విషయం అబద్ధం కాదు. అతను పుట్టాకనే వాళ్ళ అమ్మ నాన్న పెళ్ళి చేసుకున్నారు. నేను మా వాడిని సమర్థించడం లేదు.

'అతను చాలా బాధపడ్డాడు. వెంటనే ఇల్లు ఖాళీచేసేసి ఆ వాటా అద్దెకిచ్చే శాడు ఇంకోచోట అద్దె యింట్లోకి మారి పోయాడు.

'నేను మా వాడిని క్షమాపణ చెప్పకో మన్నాను. ఎలక్షను వేడిలో వున్నాడు. చెప్పకోనన్నాడు. ఎలక్షను అయిన తర్వాత కూడ ఆ పంతం మీదే వున్నాడు.

'నా మనసు విరిగిపోయింది. వాళ్ళు విడిపోవడానికి పరోక్షంగా కారణం నేనే అయ్యాను. ఎందుకంటే అతని తల్లిదండ్రుల విషయం నా ద్వారానే మా వాడికి తెలిసింది. మా ఆవిడతో ఏదో సందర్భంలో చెబు తోంటే విన్నాడు మరో వూరిలో జరిగిన విషయం నా కొక్కడికే తెలుసు.

'వాళ్ళయిద్దరూ కలవాలని ఎంతగా కోరుకున్నానో అంత అశక్తుడనయ్యాను. నాకు యిప్పుడు, యీ ఆపరేషన్ అవు తున్నప్పుడు వాళ్ళు తిరిగి కలవాలని కోరిక ఎక్కువయ్యింది...అదే జరిగితే నాకు ఆరోగ్యం ఎలా వున్నా చింతలేదు...ఆయువు ఎంత తగ్గినా బాధలేదు...' అన్నారాయన లోతయిన కళ్ళలోంచి ఆశలేని చూపు చూస్తూ.

రాజారావుగారు చాలాసేపు మాట్లాడ లేకపోయారు. తర్వాత 'ఇంతకీ ఆ స్నేహితుడెవరండీ' అన్నారు.

'పేరు తెలుసుకోవాలని వుందా! అతని

పేరు నీలకంఠం' అన్నారు పరంధామయ్య గారు.

రాజారావుగారు ఆశ్చర్యపోయారు. ఏదో మాట్లాడబోయి తమాయించుకున్నారు ఇదేమీ గమనించని పరంధామయ్యగారు మాట్లాడుతున్నారు.

'రాక రాక వచ్చి నీకు బాధ కలిగిస్తున్నట్లున్నాను నా విషయాలు చెప్పి. నాకు చిలుం వచ్చే ఆపరేషను. అసలు సంగతి చెప్పడం మరచిపోయాను నా మనవరాలు రాణి నీకు తెలుసుగా, ఎల్లుండివస్తోంది' అన్నారాయన

రాజారావుగారికి చాలా వుత్సాహం కలిగింది 'రాణీని చూడాలి, చూసి చాలాకాలం అయింది' అన్నారు

ఆయన ముఖం ఆనందంతో వెలిగింది. తన కిష్టమయిన వ్యక్తిని చూడబోతున్న ఆనందం ఆయన ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది

రాణీ ఆయన యింటికి బంతిపూల కోసం వచ్చేది 'బంతిపువ్వుల అమ్మాయీ' అని పిలిచేవాడు

'అలా పిలిస్తే పలకను' అనేది. 'పోనీ పట్టాలు ఘల్లుఘల్లుమనిపిస్తూ వుంటావు 'పట్టాల అమ్మాయి' అని పిలవనా' అనేవారు

కాటుక మొహం అంతా చేసుకొన్నప్పుడు 'కాటుక అమ్మాయి' అనీ, గోరింటాకు కోసంవస్తే 'గోరింటాకు అమ్మాయి' అనీ పిలిచేవారు.

ఎప్పుడూ యిక్కడికి వచ్చేది రాజారావుగారి భార్యచేత రోజకోరకం జడవేయించుకునేది.

ప్రతిరోజూ వినాయకుడి గుడికి ప్రసాదాల వేళకి రాజారావుగారిని తీసుకుని వెళ్ళేది రాణీ దేవుడికి మూడు ప్రదక్షిణలుచేస్తేగాని ప్రసాదం పెట్టననేవాడు పూజారి దృష్టి ప్రసాదంమీద వుండగా దేవుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసేవాళ్ళు రాణీ, పద్మ. తొందరగా ప్రదక్షిణాలు అయిపోవటానికి పరిగెత్తే వాళ్ళు పరిగెడితే పుణ్యం రాదని, మళ్లీ మెల్లగా నడుస్తూ ప్రదక్షిణ చెయ్యమనేవాడు పూజారి ఆతర్వాత అడిగినంత ప్రసాదం పెట్టేవాడు. తన ప్రసాదంలో కొంత రాజారావుగారికిచ్చి ఆయన ప్రసాదంలో కొంత తను తినేది రాణీ.

'పద్మ, రాణీ, పరంధామయ్యగారు— ఈ ముగ్గురంటే చాల యిష్టం వుంది రాజారావుగారికి వాళ్ళకెప్పుడూ మంచి జరగాలని కోరుకుంటారు. వాళ్ళ సమస్యలు సొంత సమస్యల్లా బాధిస్తాయి. వాళ్ళ క్షేమం తనక్షేమంలా వుంటుంది.

అందుకే రాణీ వస్తోందనగానే ఆయన కంత సంతోషం.

'అన్నట్లు రాణీని ఈవూరే యిస్తున్నాము' అన్న పరంధామయ్యగారి మాటలతో మళ్లీ ఈలోకంలోకి వచ్చారు రాజారావుగారు.

'ఈవూరా ? ఎవరబ్బాయి ?'

'రాజగోపాలరావు గారని కాస్త వున్నవాడే ఏందుకో మన సంబంధం అంటే ఒప్పుకున్నారు. ఒప్పుకోవడమేకాదు, పట్టుదలగా కూడ వున్నారు అబ్బాయి యింటరు చదివాడు వ్యాపారం చేస్తున్నాడుట. అన్నిటికన్నా ముఖ్యం పిల్లని కుర్రవాడు ఇంతకుముందే చూశాడుట, కట్నం కానుకలు లేకుండా ఒప్పుకున్నాడు' అన్నారాయన

'నాకొక రాజగోపాలరావుగారు తెలుసు. ఇన్‌కమ్‌టాక్స్ డిపార్టుమెంటులో పనిచేసి ఏడాదిక్రితం రిటైరయాడు.'

'ఆయన వుండేది ఎక్కడ ?'

'దీపాలవారి వీధిలో'

'అయితే ఆయనే. నీకు ముందే తెలుసన్న మాట !'

'తెలుసు,' అన్నారేగాని రాజారావుగారిలో వుత్సాహం లేదు రాజగోపాలరావు గారి అబ్బాయికూడ తెలుసు పచ్చి వ్యసనపరుడు అసహ్యంచుకోదగిన జూదగాడు అలా కనిపించడు అంతే

అయితే కుదిరిన పెళ్ళిని నిజంచెప్పి చెడగొట్టాలా ? పెళ్ళితో ఎలాంటి వ్యసనాలైనా పోతాయని సమాధాన పడాలా ?

రాజారావు గారికైతే ఈ సంబంధం ఏమాత్రం ఇష్టంలేదు. అయితే తనకై తను మాట్లాడ దలచుకోలేదు. వాళ్ళు పట్టుబట్టి అడిగితేనే చెబుతామనుకున్నాడు. కాని, తన ప్రాణ సమానమయిన రాణి జీవితం పాడవుతోందని భయం. ఆడపిల్లకి పెళ్లికదరడం కష్టంగా వున్నరోజుల్లో ఏదోవొకటి చేసి తల్లిదండ్రులు బరువు తీర్చుకుంటున్నప్పుడు తను అడ్డుపడటం భావ్యమా ? ఈ సంబంధం తప్పిస్తే మళ్లీ ఇంకోసంబంధం ఈమాత్రం సవ్యమైనది వాళ్ళు చూస్తారా ? రాజారావుగారు ఆలోచిస్తున్నారు.

రాజారావుగారికి సందర్భంలో మరో సంగతి గుర్తుకు వచ్చింది. ఈ రాజగోపాల రావుగారు ఎవరోకాదు. రామకృష్ణకి వరుసకి మామయ్య అవుతాడు. ఈ విషయం రామకృష్ణద్వారా తెలిసింది. అప్పుడు అతను గోపాలరావు కొడుకుని గురించి కూడ కొంత చెప్పాడు. తమకి వాళ్లతో రాకపోకలు లేవని, కుటుంబాలు విడిపోయాయని కూడా చెప్పాడు.

* * *

మర్నాడు రాణి వచ్చింది రాజారావుగారు పరంధామయ్యగారికీ, శేషాద్రికి చెప్పి రాణిని తన యింటికి తీసుకు వచ్చాడు. రాణీ, పద్మ మాట్లాడుకున్నారు.

పద్మ, రామకృష్ణ సంగతి తప్ప అన్నీ మాట్లాడింది అతని సంగతి ఎత్తలేదు ఆ విషయం ఏమీ నిర్ణయం కాకుండానే అతన్ని గురించి చెడ్డ అభిప్రాయం కలిగ నివ్వటం ఆమె కిష్టంలేక పోయింది.

'నీ పెళ్ళి కదటమ్మా' అన్నారు రాజారావుగారు రాణి తనకి మంచినీళ్ళు అందిస్తున్నప్పుడు పద్మ లేదు అప్పుడు.

'అవును' అంది తలవంచుకుని

'నీలకంఠంగారని మీనాన్న స్నేహితుడు లేడూ. ఆయనకి పెత్తల్లి అల్లుడు రాజగోపాలరావుగారు. నాకు రామకృష్ణ చెప్పాడు.'

'ఎవరైతే నాకెందుకు ?' అంది రాణీ పట్టించుకోకుండా.

'ఏం అలా అంటున్నావు ?' అన్నారాయన ముందుకు వంగి

'మీరు తండ్రిలాంటివారు. మీదగ్గర దాచడం ఎందుకూ నాకు ఆ సంబంధం యిష్టంలేదు' అంది.

'ఎందుకని ?'

'నాకతను నచ్చలేదు.'

'ఏం ?'

'ఏమో అతనేకాదు ఎవరూ నచ్చరు నాకు మా బావనే పెళ్ళిచేసుకోవాలనుంది' అంది

'నీకు మేనరికం వుందా ? అయి

జయాట సంబంధానికెందుకెళ్ళాడు మీ నాన్న?'

'మొదట్లో ఇష్టమే మా నాన్నకి. ఒప్పుకున్నప్పుడు కూడా తాతయ్య జబ్బు విషయం, ఆపరేషను విషయం కను క్కుందామని ఎక్కడికి వచ్చినప్పుడు శం కరలింగంగారితో పరిచయం అయిం ది. ఆ తరువాత డబ్బుచూసి నేనా యింట్లో సుఖపడతానన్నారు. ఏక్షణాన తోచిందో అతి పెళ్ళికి కాదన్నారు. మా బావ గారిని ఆహ్వానించడం మానివేశారు. ఇదే జరిగిపోయారు.'

'మరి చెప్పలేదా?'

'తాతయ్యకి చెప్పాను. తాతయ్య మా నాన్నని అడిగారు. 'రాణీ నీ కూతురా? నీ కూతురా?' అని అడిగారు నాన్న. తాతయ్య ఆపైన మాట్లాడలేదు. మా బావగారి సంగతి మీకు తెలుసుగా. వాడు ... 'నన్ను ఒక అంటున్నా పైనున్న కాటుకగారితో యివ్వాలి' అన్నారు 'నిజమే నీ కూతురు యిష్టాయిష్టాలు చూడక్క ర్లేదా?' అన్నారు అన్నయ్య ఈ విషయంలో అన్నయ్య, నాన్న తీవ్రంగా ఘర్షణపడ్డారు. నా పెళ్ళి గురించి పంతాలు పెరిగి మాటలు పోయాయి. అన్నయ్య ఇంక ఇల్లు సెలవు తీసుకుంటూ హాస్టలుకి వెళ్ళిపోయాడు. 'వాడే మొహం వాడే వస్తాడు' అన్నారు నాన్న. నాన్న పంతం పంతమే. బహుశా

# వహాడమ ముళ్ళు

మరో నాలుగురోజులలో తాంబూలాలు తీసు కుంటారేమో' అంది విచారంగా

'అయితే మీ బావని చేసుకునే మార్గం లేదా?'

'నాన్నకి బావంటే అయిష్టంలేదు. మేము స్థితిపరులము కాకపోవడంతో శ్రీమంతుల సంబంధం వాళ్ళంతటవాళ్ళు వచ్చి అడగటంతో నాన్న మనసు మారింది మా స్థాయికి ఆ సంబంధం ఎక్కువని నాన్నకి తెలియకపోలేదు అనుకోకుండా వచ్చిన ఈ అవకాశాన్ని వదులుకోకూడదన్న వుద్దేశ్యంతో నాన్న ఈ సంబంధాని కెగ బడ్డారు ఒకవేళ ఏ కారణంవల్లనైనా ఈ సంబంధం జరక్కపోతే మా నాన్న నన్ను మా బావకిచ్చి పెళ్ళిచేయడంలో సందేహం లేదు కాని, ఇప్పుడు నాకీ పెళ్ళి తప్పే సూచనలు లేవు.'

'ఎందుకు?'

'పెళ్ళికొడుకు నాకింతకు ముందే తెలుసు చదువుకునే రోజుల్లో నావెంట పడేవాడు. ఒకసారి ఘర్షణ పడ్డాము కూడ. ఆనాడే పంతం పట్టాడు నన్నెలాగైనా పెళ్ళి చేసుకుంటానని. అవకాశం కలిసి వచ్చింది. వాళ్ళనాన్నగారిచేత మా నాన్నని అడిగించాడు.' అంది రాణి దుఃఖంతో. రాణి కంఠంలో వచ్చిన వణుకు గమనించా రాయన.

'మరేం చేస్తావు?'

'పెళ్ళి కుదిరితే ఏం చేస్తాను? నాకు తెలిసి చాలమంది ఆడపిల్లలు ఇష్టంలేని పెళ్ళిళ్ళు చేసుకున్నారు. నాకూ అదే ప్రాప్తం అనుకుంటాను' అంది

రాజారావుగారి గుండెలో గాయం అయి నట్లయింది ఎవరికైనా సమస్యలు రాకూడదని తను అనుకుంటాడో ఆ పద్మ, వరంధామయ్యగారు 'రాణి' ముగ్గురికి జటిలమైన సమస్యలున్నాయి ముగ్గురివి మూడు విడదీయిలేని చిక్కులు

* * *

వరంధామయ్యగారి ఆపరేషను అయి పోయింది. ఆపరేషన్ సక్సెస్ కాని, డాక్టరు గమనించినదాన్ని బట్టి ఆయన ఎక్కువ కాలం బతకరు. కొన్నివారాల కైనా ముంది. అంతే

'నువ్వు మావూరు వచ్చి చాలాకాలం అయింది. నాయిల్లు, పిల్లలు అందర్నీ చూపిస్తాను. నేను చచ్చిపోయేలోగా నా వాళ్ళకి నా ఆత్మబంధువులాంటి నిన్ను చూపిస్తాను' అన్నారు వరంధామయ్యగారు.

రాజారావుగారు ఒప్పుకున్నారు.


రామకృష్ణ దగ్గర్నుంచి వుత్తరం రాలేదు పద్మకి రోజురోజుకీ ఆశ తగ్గి పోతోంది. ఈ పరిస్థితుల్లో తనే ఆఫీసు వెళ్ళి విషయం కనుక్కోవాలనుకుంటు న్నాడు ఇప్పుడు వరంధామయ్యగారు రమ్మం టున్నారు.

* * *

రాజారావుగారు లక్ష్మీపురం చేరు కున్నారు. వరంధామయ్య గారింట్లో దిగారు. ఇంట్లోవాళ్ళని అయినంతవరకూ పరిచయం చేసుకున్నారు. శంకరం ఊళ్ళో లేడు.

అయితే, అక్కడి పరిస్థితుల్లో ఎంత మాత్రం మార్పు కనబడలేదు వరంధా మయ్యగారు చెప్పినట్లే, రాణి చెప్పినట్లే వున్నాయి. నీలకంఠంతో వైరం విషయంలో గాని, రాణీ పెళ్ళి విషయంలోగాని కేషాద్రి అభిప్రాయం కించిత్తు కూడా వదలేకపోవడం గమనించారు. రామకృష్ణ విశ్శె బాసు తున్నట్లుగా కూడా తెలుసుకున్నాడు ఆయన.

ఆయన మనస్సు కల్లోలం అయి



పోయింది. ప్రశాంతంగా వుంటుందని వూరు బయట చెరువు దగ్గరికి ఆ సాయంత్రం బయలుదేరారాయన. చెరువువొడ్డున తోట లోకి వెళ్లారు. చెట్టు వేళ్ల మీద కూర్చుని చెరువులోకి రాయి విసురుతూ ఆలోచిస్తున్నారు.

చెరువుచుట్టూ చెట్లు దట్టంగా అందంగా వున్నాయి.

అందమైన ప్రకృతి ఆయనకు ప్రశాంతత చేకూర్చలేక పోతూంది.

తన సమస్యలు చిక్కులు ఆయనకు పదేపదే జ్ఞాపకం వచ్చి వేధిస్తున్నాయి తన సమస్యలు కదాన్నిమించి ఒకటున్నాయి ఏదీ యిదా వేయదగ్గ సమస్యకాదు ఎలా తీరతాయో ఏమిటో ?

తనకూతురు పద్మ పెళ్లి రామకృష్ణతో జరగాలంటే తను పదివేలు కట్నం అన్నా ఈయాలి ఇది అసంభవం లేకపోతే, అనిటిపిల్ల బాలని కట్నంలేకుండా ఎవరన్నా చేసుకోవాలి ఇది మరీ అసంభవం.

రాణీకి దాని బావతో పెళ్లి జరగాలంటే రాజగోపాలరావుగారి కొడుకుతో వివాహం రద్దు కావాలి కానీ, చూస్తూ చూస్తూ శ్రీమంతుల సంబంధాన్ని అంత తేలిగ్గా పోనిచ్చే వ్యక్తికాదు శేషాద్రి తను పంతం పట్టి చేసుకుంటానన్న పిల్ల రాణీని వదలడు ఆ వరుడు

నీలకంఠం, శేషాద్రిలమధ్య పేరుకు పోయిన వైషమ్యం తీరిపోవడం, పరంధామయ్యగారికి సంతోషం కలగడం మరీ అసాధ్యం.

ఈ మూడూ విడదీయలేని చిక్కులు ప్రతీది ఒక చిక్కుముడి

ఏదైనా అద్భుతం జరిగితేతప్ప ఈ సమస్యలు ఇప్పట్లో తీరేలా కనిపించలేదు రాజారావుగారికి

ఒంటరిగా ఆ తోటలో అలా కూర్చుంటే ఆయనకి ఒకటే అన్పించింది. ఇప్పుడు ఏ దేవుడో కనబడి 'ఇదుగో ఒక సంఘటన కల్పిస్తున్నాను. ఇప్పుడు నీ కళ్లముందు జరుగుతుంది దానితో నీ సమస్యలు మూడూ తీరిపోతాయి' అని చెబితే బాగుండును అనిపించింది.

ఆలోచనలతో అలసిపోయిన రాజారావు గారికి, మాగన్నుగా నిద్రపట్టింది.

అలా ఎంతసేపు పడుకున్నారో ఏమో గాని, దూరంగా చిన్న అలికిడికి మెలకువ వచ్చింది.

ఎదురుగా చెరువుగట్టుమీద కూర్చుని చెరువులోకి సరదాగా గులకరాళ్లు విసురుతున్న 'జంట' కనిపించింది. వాళ్లు కబుర్లు చెప్పుకుంటున్నారు ఇద్దరిదీ చిన్నవయసే. పెళ్లి చేసుకునే వయసు వాళ్లు తనని చూడటం లేదు

ఆ అబ్బాయిని ఎక్కడో చూసినట్లని పించింది ఆయనకి, ఇంకొకసారి పరీక్షగా చూశారు పూర్తిగా శేషాద్రి పోలిక, అతను శంకరం !

ఆశ్చర్యం వేసింది ఆయనకి. శంకరం వూళ్లోకి వచ్చాడని యింట్లో ఎవరికీ తెలీదు ఇంటికి రాలేదు అతను ఎప్పుడు వచ్చాడు ? పక్కన అమ్మాయి ఎవరు ?

అంతలో వాళ్లు లేచివెళ్లడం చూశారు. నడకనిబట్టి తెలుసుకున్నారు ఆ అమ్మాయి ఎవరో

రాజారావుగారి కళ్లు మెరిశాయి. సంభ్రమంతో రెప్పలార్పకుండా చూశారు, పట్టలేని ఆనందంతో ఒళ్లు పులకరించి పోయింది. రక్తం వుత్సాహంతో పరవళ్లు


కృష్ణాజిల్లా రచయితల సహకార సంఘం ప్రచురణ
సి. నరసింహారావు ఆరు క్రొత్త తరహా నవలలు

స్తబ్ధత
సమీక్ష
అన్వేషణ
సంఘర్షణ
అశాంతి
ప్రశాంతి

అందంగా బైండు చేయబడ్డ ఒక్కొక్క నవల వెల ఇప్పుడు 3 రూ
మాత్రమే 18 రూ M.O చేస్తే పోష్టేజీ ఉచితం రిజిష్టరు పోష్టులో
కావలసినవారు 19 రూ M.O చేయాలి V.P P ద్వారా పంపబడును.

చైతన్య పబ్లికేషన్స్ ఏలూరు రోడ్ విజయవాడ-2.

తొక్కింది శరీరం అంతా చైతన్యవంతం అయింది. అప్పుడిక మనస్సులోనే కృతజ్ఞత చెప్పుకున్నారు,

ఆ అమ్మాయి బాల !!

*　　*　　*

శంకరం కాసేపయ్యాక యింటికి వచ్చాడు. తర్వాత కాసేపటికి అతన్ని వంటరిగా పిలిచారు రాజారావుగారు.

'చూడుబాబూ శంకరం! నిన్నివాళే చూశాననుకో. అయినా చనువుగా ఒక సంగతి అడుగుతున్నాను. బాలతో నువ్వు చనువుగా వుండటం చూశానిందాక...' అన్నారు.

శంకరం ఆశ్చర్యంగా ఆయన కేసి చూశాడు. 'అయితే మీకంతా తెలుసన్న మాట! అయితే వినండి. నేను బాలని పెళ్లి చేసుకోబోతున్నాను' అన్నాడు.

శంకరం కళ్ళు మెరుస్తున్నాయి అతని కళ్ళముందు ఈమధ్య జరిగిన సంఘటనలు తిరుగుతున్నాయి.

...తను సెలవులకి వచ్చి గుళ్లో పొగడ చెట్టు వెనుక కూర్చుని బొమ్మలు గీసు కుంటున్నాడు. గుళ్లో తను తప్ప ఎవరూ లేరు

అప్పుడు బాల, వాళ్లఅమ్మ గుడికి వచ్చారు దేవుడికి నైవేద్యం పెట్టారు.

తర్వాత వెళ్లిపోతున్నప్పుడు బాలతన్ని గమనించింది.

గుడిబయటకి వెళ్లి 'అమ్మా నాలుగు పొగడపూలు ఏరుకొస్తానే. నడుస్తూవుండు' అంటూ అమ్మని పంపించి వేసింది. తర్వాత మెల్లిగా తన దగ్గరకు వచ్చి ప్రసాదం చేతుల్లో పెట్టింది. తనకి ఒళ్లు పులక రించింది. తను పొగడపూలు ఏరి యిచ్చాడు. ఒడిలో పెట్టుకుంది.

ఈ బాలకా తను దూరంగావుండి పట్నంలో చదువుకుంటున్నాడు! ఈమె నేనా తను గమనించనిది అనిపించింది.

తనే సర్వస్వంగా చూసే బాల కళ్లల్లో ఆరాధనతన్ని పూర్తిగా వశపరచుకొంది. క్రమంగా బాలతో సాన్నిహిత్యం ఏర్పడింది. ఇప్పుడు బాల లేనిదే బ్రతుకులేదు...

శంకరం కళ్ళముందుపర అతనికి బాల అంటే వున్న అనురాగం గుర్తించారు రాజారావుగారు. ఆయన శరీరంలో విద్యుత్తు ప్రవహించింది.

'రెండు కుటుంబాల మధ్య వైరం సంగతి ఏమీ తెలుసుకోకుండా మీవాళ్లు ఒప్పు కోకపోతే' అన్నారాయన సందేహం తీరక.

'ఒప్పుకోకపోయినా చేసుకుంటాను. నిశ్చయం చేసుకున్నాను కూడ ఇష్టమైన వాళ్ళు పెళ్లికివస్తారు' అన్నాడు శంకరం దృఢంగా.

రాజారావుగారికి తృప్తి కలిగింది.

'మీ నాన్నగారికి చెప్పి చూస్తాను ముందు చెప్పి చూడాలికదా.' అన్నా రాయన.

'మీ యిష్టం' అన్నాడు శంకరం

*　　*　　*

శంకరం పట్టుదల తెలిసిన శేషాద్రి లొంగిపోయాడు. చెల్లి పెళ్లి విషయంలో శంకరం దెబ్బలాడి యింక సెలవులకి కూడ రానని వెళ్లిపోవడం, మళ్ళా బాలకోసం రావడం, వచ్చి యింటికి రాకపోవడం వీటివలన ఆయనకి కొడుకు పట్టుదల గురించి తెలిసి వచ్చింది. ఎదిగి వచ్చిన కొడుకు దూరం అయిపోతాడంటే ఆయనకి తన పట్టుదల, మూర్ఖత్వంవల్ల ఏమి నష్టపోతున్నదీ తెలిసి వచ్చింది. ఇప్పుడు కాదంటే శంకరం యిల్లు విడిచివెళ్లి పోతాడనీ, యింక జీవితంలో కనిపించడనీ తెలుసు. అందుకే కొడుకు పెళ్లికి అంగీక రించాడు.

పైకి మాత్రం గంభీరంగా 'మావాడు అంతగా పట్టుబడితే నేను కాదనను' అన్నా డాయన.

అవిటిపిల్ల బాలవివాహం అనగానే నీల కంఠం మెత్తబడ్డాడు. 'మా బాల యిష్ట పడింది. నాకు మా శేషాద్రి మేలు చేస్తు న్నాడు. పాత విరోధం అంతా మర్చిపోదాము' అన్నాడు.

శేషాద్రి కూడ తను ఇదివరకు తొందర పాటుతో అన్న మాట గురించి పశ్చాత్తా పంతో వున్నాడు. 'నీలకంఠం నన్ను క్షమిస్తే నేను ఎప్పటిలాగే వుంటాను' అన్నాడు.

బాల శంకరంల వివాహానికి వెంటనే తాంబూలాలు పుచ్చుకున్నారు.

*　　*　　*

పెద్దల అంగీకారంతో, పెద్దల సమ క్షంలో పెళ్ళి గుళ్లో జరపడానికి నిశ్చ యించారు. బంధువులంతా వచ్చారు. అంతా పెళ్ళికి వచ్చిన ఆడ, మగవారితో కళ కళ లాడుతోంది.

వైభవంగా జరుగుతున్న పెళ్ళిలో స్తంభాన్నానుకుని ఒంటరిగా ఆలోచిస్తున్న రాజారావుగారికి ఇదంతా కల, వైష్ణవ మాయా అనిపించింది. ఎన్ని అసంభవాలు ఒక్కసారి సంభవం కావడం చూస్తే, ఆయనకి యిదంతా ఎంతో వింతగా అనిపిస్తోంది.

బాల, శంకరంల వివాహంతో తన మూడు సమస్యలూ మంచులా విడిపోతు న్నాయి

బాల, శంకరంల పెళ్ళికి అంగీకరించ డంతో నీలకంఠంగారికి శేషాద్రి చేసిన మంచి, చూపిన ఔదార్యం ఆయన పాత విరోధాన్ని మరచిపోయి స్నేహాన్ని పునరుద్ధ రించేందుకు తోడ్పడింది. ఆ రకంగా పరంధామయ్యగారి సమస్య తీరుతోంది

ఈ పెళ్లివల్ల బాల మామయ్య రాజ గోపాలరావు రాణిని 'చంద్రిక వదిన' కావ డంతో ఆయన కొడుకుకి రాణిని బలవం తాన ఇచ్చే సమస్య, పరిష్కారం అయిపో యింది శేషాద్రి రాణిని ఆమె కొడుకి యివ్వ డానికి అంగీకరించాడు ఆ రకంగా రాణి సమస్య తీరుతోంది

అన్నిటికంటే ముఖ్యం బాలని శంకరం అంగీకరించడంతో తన మేనకోడలు పద్మ రామకృష్ణని చేసుకోవడానికి అడ్డుగావున్న కష్టం సమస్య తీరిపోతోంది

ఇన్ని సమస్యలు ఒక్క పెళ్ళితో తీరు తోంటే రాజారావుగారికి కళ్ల నీళ్ళు నిండుతున్నాయి.

వైభవంగా జరుగుతున్న పెళ్లిలో ఆయనకేమీ కన్పించడంలేదు.

పరంధామయ్యగారు, రాణి సందడిగా తిరుగుతున్నారు పెళ్ళి పందిట్లో

*　　*　　*

మాంగల్యధారణ జరుగుతోంది.

'ఇదంతా మా అదృష్టం మా అమ్మా యికి పెళ్లే కాదనుకొన్నాము. శంకరం మాకు అల్లుడు కాడు. మా పాలిటి దేవుడు. మా అమ్మాయి మెళ్లో మూడు ముళ్లు వేస్తున్నాడు' అని నీలకంఠంగారి భార్య అంటున్న మాటలు విని రాజారావు గారికి నవ్వు వచ్చింది.

తనకున్న 'చిక్కుముడి'లాంటి మూడు సమస్యలని పరిష్కరిస్తున్న శంకరాన్ని చూస్తూ 'లేదు, లేదు శంకరం మూడు ముళ్ళు విప్పుతున్నాడు' అనుకున్నారాయన ఆనందంగా,

(అయిపోయింది)